


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 02-10-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 19 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రాష్ట్రంలో పర్యటించనున్న 15వ ఆర్థిక సంఘం

అమరావతి: ఈనెల 10, 11, 12 తేదీలలో 15వ ఆర్థిక సంఘం రాష్ట్రంలో పర్యటించనుంది. ఈనెల 11న సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశం కానుంది. అక్టోబర్ 12న రాష్ట్రంలోని రాజకీయ పార్టీలతో, స్థానిక సంస్థల ప్రతినిధులతో భేటీ కానుంది. దాంతోపాటు ప్రాంతీయ పర్యటనలు కూడా చేయనుంది. కాగా, ఆర్థికసంఘం పర్యటన నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఆర్థికశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు.

ఈనెల 10 నుంచి మూడు రోజులపాటు ఏర్పాట్లపై చర్చించారు. ఆర్థిక సంఘంతో చర్చించాల్సిన ముఖ్యమైన అంశాలపై సూచనలు చేశారు. ఆర్థిక సంఘానికి అందించే వినతిపత్రంపైనా చర్చించారు.

## పోలవరానికి వ్యతిరేకిని కాదు..

- న్యాయం చేయమంటే.. ప్రాజెక్టును ఆపమని కాదు
- నిర్వాసితుల గోడును పట్టించుకోవడంలేదు
- ప్రజల కష్టాలు, కన్నీళ్లు తెలిసిన వ్యక్తిని

### వేలేరు పాడులో జరిగిన సభలో పవన్



పోలవరం : ప్రాజెక్టుకు వ్యతిరేకిని కాదంటున్నారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్. పోలవరం నిర్వాసితుల కష్టాలను తెలుసుకోవడానికే వచ్చానని.. వారికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమే తన ఉద్దేశమన్నారు. సోమవారం జనసేనాని పోలవరం ముంపు మండలాల్లో పర్యటించారు. కుకునూరు, వేలేరుపాడుల్లో నిర్వాసితులతో సమావేశమయ్యారు. పరిహారంతో పాటూ వారు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు పవన్ కళ్యాణ్. స్థానికులు కూడా గ్రామాల్లో సమస్యల్ని జనసేనానితో చెప్పుకొన్నారు. అనంతరం వేలేరు పాడులో జరిగిన సభలో పవన్ మాట్లాడారు.

2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు పరిహారం అందజేయాలన్నారు పవన్. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం నిర్వాసితులు తమ భూముల్ని త్యాగం చేశారని.. వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వానికి కాంట్రాక్టర్లను మార్చడంలో ఉన్న ఆసక్తి.. నిర్వాసితుల గోడును పట్టించుకోవడంలో లేదన్నారు. తాను పోలవరం ముంపు మండలాలకు వస్తుంటే ప్రాజెక్టుకు వ్యతిరేకమనే ప్రచారం చేస్తున్నారని.. అభివృద్ధికి వ్యతిరేకమంటూ విమర్శలు చేస్తున్నారని గుర్తు చేశారు. తాను పోలవరం

తరువాయి 2లో..

## జీఎస్‌టీ వసూళ్లు.. రూ. 94,442కోట్లు




దిల్లీ: సెప్టెంబరులో జీఎస్‌టీ వసూళ్లు కాస్త పెరిగాయ్. గత నెలలో రూ. 94,442 కోట్లు జీఎస్‌టీ కింద వసూలైనట్లు ఆర్థిక శాఖ సోమవారం ప్రకటించింది. ఆగస్టు నెలతో పోల్చుకుంటే ఈ మొత్తం కాస్త ఎక్కువగా ఉంది. ఆగస్టులో వసూళ్లు రూ. 93,690 కోట్లకు మాత్రమే పరిమితమయ్యాయి.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు అత్యంత తక్కువ వసూళ్లు ఆగస్టులోనే జరగడం గమనార్హం. ఏప్రిల్‌లో అత్యంత ఎక్కువగా రూ.1.03 లక్షల కోట్ల జీఎస్‌టీ వసూళ్లు నమోదయ్యాయి.

సెప్టెంబరులో వసూలైన రూ. 94,442 కోట్లలో కేంద్ర జీఎస్‌టీ రూ. 15,318కోట్లు .. రాష్ట్ర జీఎస్‌టీ రూ. 21,061కోట్లు, సమ్మిళిత జీఎస్‌టీ రూ. 50,070కోట్లు,

తరువాయి 2లో..

# బడాచోరు...దగాకోరు

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేని ఏకైక జిల్లా కేంద్ర విజయనగరం
- వైఎస్ హయాంలోనే తోటపల్లి ప్రాజెక్టు 90 శాతం పూర్తి
- ఆసియాలోనే మొదటిసారిగా రబ్బర్ డ్యాంను నిర్మించిన ఘనత వైఎస్సార్‌ది
- జూట్ మిల్లుల్లో 1200 మంది ఉద్యోగాలు కోల్పోయారు

### మూడు లాంతర్ల జంక్షన్‌లో భారీ బహిరంగ వైయస్ జగన్



విజయనగరం: ఆ పెద్దమనిషిని అడుతున్నా నాలుగున్నర ఏళ్ళల్లో ఏం చేశావని? బిజెపితో సంసారం చేయలేదా? వారికి వంగివంగి దండాలు పెట్టలేదా? హెూదా తాకట్టు పెట్టలేదా? ఇప్పటివరకు ఇచ్చిన హామీలను లంచాలకు కక్కుర్తిపడి ....బిజెపికి కుదవబెట్టలేదా? అంటూ రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు వై.ఎస్.జగన్మోహనరెడ్డి ప్రశ్నలను సంధించారు. విజయనగరం నియోజక వర్గ సంకల్పయాత్రలో భాగంగా స్థానిక మూడులాంతర్లు జంక్షన్ వద్ద సోమవారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఇచ్చిన హామీలన్నీ ఏమయ్యాయి. విజయనగరం జిల్లా ప్రజలను హామీలతో ముంచెత్తి చేతులు ఎత్తేశావే! మెడికల్ కాలేజీ అన్నావ్, స్మార్ట్ సిటీ అన్నావ్, ఫుడ్‌కోర్టు అన్నావ్, గిరిజన యూనివర్శిటీ అన్నావ్, ఎలక్ట్రానికల్ పాలన అన్నావ్ పారిశ్రామిక నటరం అన్నావ్, ఉన్న జ్యూట్ మిల్లులు మూయించి బంగ్లాదేశ్ నుచి జూట్ సంచులు తెస్తానంటున్నావ్. కార్మికుల కడుపులు కొట్టి వారిని నడిరోడ్‌న నిల్చోబెట్టి గ్రీన్‌సిటీ, అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ పేరు జెప్పి రైతులను నట్టేటముంచి ఏం సాధించావ్ వేలాది కోట్ల రూపాయలు, నువ్వు..నీ కొడుకు దోచుకున్నారు. నువ్వొక అబద్ధాల పుట్ట...అని దుయ్యబెట్టారు. నీకు తోడు ఇంకో పెద్ద మనిషి విజయనగరంలో ఉన్నారు. కేంద్ర మంత్రిగా..అంతకు ముందు రాష్ట్ర మంత్రులుగా అనేక హెూదాల్లో పనిచేసి అన్నింటికి ప్రక్కనే ఉంటూ ప్రశ్నించరు. మూనంగా అన్ని చూస్తుంటారు. అని పరోక్షంగా అశోక్‌గజపతిరాజును ఎద్దేవా చేశారు. సమాజం ఎంత దిగజారింది. పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో ఒక్కసారి ఆలోచించండి. తోటపల్లి రిజర్వాయర్‌కు 400 కోట్లు రూపాయలు ఇస్తే కనీసం 10 శాతం కూడా పనులు పూర్తిచేయలేదు. ఘూంఘూవతికి 118 కోఉట్ల రూపాయల ఇస్తే దానిని మూలచేరుస్తున్నారు. ప్రభుత్వం తపపున ఇన్నేళ్ళలో కనీసం ఒక డిగ్రీ కళాశాల విజయనగరంలో లేదు. అదీ మమన దౌర్భాగ్యం. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి చేసిన పనులు ముగింపు వచ్చేలోగా వారు పరమపదించగా ఇల్లంతా కట్టాక ఆ మేం గేట్లు చేయించి చేశామని చెప్పుకునే పెద్దమనిషి చంద్రబాబునాయుడు. కనీసం ఒక్క పనికూడా జరగలేదు. గతంలో టిడిపి ఓడిపోయిన కాలంలో ఆ కాస్త సమయంలో రాజశేఖర్ రెడ్డి చేసిన పనులను చూసి రామన్నరాజ్యమన్న ప్రజలు ఈ నాలుగున్నర ఏళ్ళల్లో ఒక్క పనికూడా లేక, ఉన్న పనులు జరగక చంద్రబాబునాయుడు అన్నా టిడిపి అన్నా విసుగుచెందారు. 30 ఏళ్ళు ఒక నియోజక వర్గం ఒక పార్టీకి చెందిన

తరువాయి 7లో..

## ఎన్నికల ప్రీ మేనిఫెస్టో విడుదల చేసిన ఏపీ కాంగ్రెస్



విజయవాడ : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏపీకి ప్రత్యేక హోదాపైనే రాహుల్ గాంధీ తొలి సంతకం చేస్తారని ఏపీపీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎన్నికల ప్రీ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..అధికారంలోకి వస్తే రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల వరకు రుణ మాఫీచేస్తామని హామీ

తరువాయి 2లో..

## తండ్రీ కొడుకులు కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ

విజయవాడ: మరో రెండు, మూడు నెలల్లో చంద్రబాబు పదవి ఊడటం ఖాయమని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. విజయవాడ నగర భాజపా అధ్యక్షుడిగా అడ్డూరి శ్రీరామ్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తండ్రీకొడుకులు కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. చంద్రబాబుది అన్నం పెట్టే

తరువాయి 2లో..







# యువత అహింసను అనుసరించాలి

## గాంధేయవాది పిళ్ల రామారావు



ఆంధ్రాయూనివర్శిటీ : యువత అహింసను అనుసరించాలని గాంధేయవాది, ఏయూ పూర్వ అకడమిక్ సెనేట్ సభ్యులు పిళ్ల రామారావు అన్నారు. సోమవారం నగరానికి చెందిన కొద్దిమంది గాంధీ ఆలోచనలో పయనించేవారు. పిళ్ల రామారావును ఆయన నివాసంలో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా పిళ్ల రామారావు మాట్లాడుతూ సత్యాగ్రహం, అహింస సిద్ధాంతాలకు విస్తృత ప్రాధాన్యం గాంధీజీ ఇచ్చారని గుర్తు చేసుకున్నారు.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య వి.బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ గాంధీజీ ఆలోచన విధానం, సూత్రాలు నేటి వర్తమాన సమాజానికి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ గాంధీ అధ్యయన కేంద్రం సంచాల కులు ఆచార్య ఏబిఎస్.వి.రంగారావు, లింగ్విస్టిక్స్ రీసెర్చ్ సొసైటీ వ్యవస్థాపకులు చల్లా క్రిష్ణవీర్ అభిషేక్, రెహమున్నీసా బేగం, డా.కె.శాంతి, బివికె.చైతన్య, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

### యువనేస్తం లబ్దిదారులకు

# నిరుద్యోగ భృతి పంపిణీ



అనకాపల్లి : పట్టణంలో జీవీఎంసీ కార్యాలయంలో యువనేస్తం లబ్దిదారులందరికీ మంగళవారం నిరుద్యోగ భృతి పంపిణీ చేయడం జరుగుతుందని అనాకపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కెకెవిఎ నారాయణరావు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రతిష్టా త్మకంగా ఏర్పాటు చేసిన యువనేస్తం లబ్దిదారులందరూ ఉదయం 9 గంటలకు జీవి ఎంసీ కార్యాలయానికి దృవీ కరణ పత్రంతో హాజరు కావా లని, చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పీలా గోవింద సత్యనారాయణ ప్రారం భిస్తారని పేర్కొన్నారు.

లబ్దిదారు లతో పాటు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు అభిమానులు హాజరై జయప్రదం చేయాలని డాక్టర్ నారాయణరావు విజ్ఞప్తి చేశారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

## ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్



అచ్యుతాపురం: ప్రతి ఒక్కరూ ఇంటి పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రమైన అచ్యుతాపురంలో సోమవారం స్వచ్ఛతే సేవ అవగాహన కార్యక్రమంలో ఆయన అధికారులతో కలిసి చీపురుపట్టి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బలరాముడు, ఇవో ఆర్‌డి వాసుదేవరావు, హౌసింగ్ ఏఈ ప్రసాద్, ఎంఈవో దేవరాయల్, ఎంపీడీవో శ్రావణి కుమారి, టీడీపీ నాయకులు కూనిశెట్టి రమణ, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు భూములు అందించాలి



**ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం**

నర్సీపట్నం : భూమి లేని నిరుపేదలకు భూములను అందించాలని, లోక్‌జనశక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు ఆర్‌వి.సూర్యచంద్ర ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నాతవరం మండలం ములగపూడి, బెన్నవరం, నర్సీపట్నం మండలం మెట్టపాలెం తదితర గ్రామాల్లోనిఎస్సీ, బిసి, ఒసి వెనుకబడిన కులాలకు చెందిన సొంత భూమి లేదన్నారు. వ్యవసాయ కూలీ చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామన్నారు. గత 40 సంవత్సరాల నుండి నాతవరం పెడుమికొండ 700 ఎకరాల అక్కడ భూమి లేని పేదల తోటలు పెంచి బతుకుంటు వారితో పాటు మేము ఈ మూడు గ్రామాల ప్రజలు భూమి లేని వ్యవసాయ కూలీలు ఇక్కడ డి గ్రేడ్ ఫారెస్ట్ భూమిలో సాగు చేసుకొని బతుకుతున్నారన్నారు. భూమి మీద చెట్లను పెంచి జీవనోపాధి పొందుతున్నారు. ఇప్పుడు ఫారెస్ట్‌అధికారులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. దీనిపై స్పందించి పేదలకు భూహక్కులు కల్పించాలని కోరారు. ములగపూడి గ్రామ ఎస్సీ కాలనీలో అంటరాని తనం సాంఘిక దురాచారం భారతదేశంలో ఇప్పటికి కొనసాగుతున్నాయన్నారు. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

### మాతృభాషను

# మాతృమూర్తిని గౌరవించాలి

విజయనగరం: మాతృభాషను మాతృమూర్తిని గౌరవించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ తెలుగు భాషా విశిష్ట సేవా పురస్కార గ్రహీత, తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ అన్నారు. బాలాజీ వాకర్స్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జాతికి జీవగర్రల్లాంటి భాష, సంస్కృతులను కాపాడి పరిపుష్టం చేసుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని అన్నారు. ఉగ్గుపాలతో విలువల్ని రంగరించి పోసి తెలుగు భాష విశిష్టతను మాతృమూర్తులు పిల్లలకు తెలపాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఇంట్లో తెలుగులోనే మాట్లాడడం ద్వారా తెలుగు భాష పదికాలాల పాటు పదిలంగా ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా బాలాజీ వాకర్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జి ఎస్ ఎన్ రాజు, వెంకటరావు, ప్రధాన సలహాదారు గణరాజు కృష్ణరాజులుతో పాటు పలువురు మహిళలు గురుప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు.ఈ కార్య క్రమంలో వాకర్స్ సభ్యులు వి సుబ్బరాజు,పి.గోపీచంద్, పి.సీతా లక్ష్మి, శోభా లత, కె.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# భీమా పరిహారం పంపిణీ



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 15వ వార్డు తోటవీధిలో మృతి చెందిన చింతకాయల రాధ కు చంద్రన్నభీమా పరిహారం రూ.30000 వర్తించగా ఆమె భర్త చింతకాయల వెంకటరమణ కు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు, బాండ్ ను అందించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ పేద బడుగు వర్గాల కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. చంద్రన్నభీమా, చంద్రన్న పెళ్ళికానుక, ఒంటరిమహిళలకు ఫించన్లు, మత్స్యకారులకు 50ఏళ్ళకే ఫించన్లు,నిరుద్యోగభృతి,తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్, ఎన్టీఆర్ వైద్యసేవలు తదితర పథకాలు ద్వారా ప్రతీ పేదవారి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. జనన మరణాలు ప్రతీ ఇంట్లో ఉంటాయని కాని కుటుంబ యజమాని మరణిస్తే ఆఇంట్లో వారికి ఆసరాగా చంద్రన్నభీమా పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతీఒక్కరూ చంద్రన్నభీమా చెయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమామిత్ర పోతిన వెంకటలక్ష్మి, నాయకులు గూడపు రాజు, మురళి, మట్టాదాసు,సత్తరపు శివ, రాజగిరి రమణ తదితరులు పాల్గొన్నారు.

# బొంబాయి టైలర్ మృతి



**బొంబాయి టైలర్ ఎస్‌కె.నాగూర్**

నర్సీపట్నం : నర్సీపట్నం ప్రముఖ బొంబాయి టైలర్ ఎస్‌కె.నాగూర్ ఆదివారం రాత్రి 10 గంటలకు ఆఅనారోగ్యంతో మృతి చెందారు. ఈయన గత ఆరు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. 1946లో జన్మించారు. ఈయనకు పోలీస్ టైలర్‌గా గుర్తింపు ఉంది. పట్టణంలోని పలువురు ప్రముఖులు హాజరై సంతాపాన్ని ప్రకటించారు. పోలీసు, ఫారెస్ట్ అధికార్లు తమ ప్రగాడ సానుభూతిని తెలిపారు. పట్టణంలో టైలర్ షాపులు మూసివేశారు.

**మొదటి పేజీ తరువాయి**

# జీఎస్‌టీ వసూళ్లు.. రూ. 94,442కోట్లు

సెస్ రూ. 7,993కోట్ల (దిగుమతులపై రూ. 769కోట్లు కలిపి) మేర ఉన్నాయి. సర్దుబాట్ల అనంతరం కేంద్ర జీఎస్‌టీ రూ. 30,574కోట్లు, రాష్ట్ర జీఎస్‌టీ రూ. 35,015కోట్లుగా ఉంది. మొత్తం 67లక్షల వ్యాపార సంస్థల నిర్వాహకులు గత నెలలో రిటర్నులు దాఖలు చేశారు.

# పోలవరానికి వ్యతిరేకిని కాదు..

ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదని.. బాధితులకు న్యాయం చేయమని మాత్రమే కోరుతున్నా అన్నారు.

నిర్వాసితులకు న్యాయం చేయమంటే.. ప్రాజెక్టును ఆపమని కాదన్నారు జనసేనాని. పోలవరం వల్ల భూములు కోల్పోయిన గిరిజనులు, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయమని చెప్పడమే తన ఉద్దేశమన్నారు. ముంపు మండలాల్లో పర్యటించిన సమయంలో ప్రజలు వారి కష్టాలను చెప్పుకున్నారని.. వారు అధైర్య పడొద్దని ధైర్యం చెప్పారు పవన్. ప్రజల కష్టాలు, కన్నీళ్లు తెలిసిన వ్యక్తినని.. నిర్వాసితులకు న్యాయం చేసేందుకు పోరాడతానన్నారు. ఈ సమస్యల్ని సీఎం చంద్రబాబు పట్టించుకొని వారికి న్యాయం చేయాలని కోరారు.

# ఎన్నికల ప్రీ మేనిఫెస్టో విడుదల చేసిన ఏపీ కాంగ్రెస్

ఇచ్చారు. పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తెస్తామన్నారు. బీసీలకు ఇబ్బంది లేకుండా కాపులను షెడ్యూల్ 9లో కలుపుతామన్నారు. మహిళలకు చట్ట సభల్లో రిజర్వేన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రేపటి నుంచి ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి ఇంటి నుంచి వచ్చిన సలహాలు, సూచలను పరిగణలోకి తీసుకొని ఫైనల్ మేనిఫెస్టోని తయారు చేస్తామని రఘువీరా పేర్కొన్నారు.

## తండ్రీ కొడుకులు కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు

చేయినే నరికే పద్ధతి అని.. కేంద్రాన్ని కూడా అలాగే మోసం చేశారని విమర్శించారు. పచ్చ కండువా కప్పుకున్న వారికే నిధులు, సంక్షేమ పథకాలు అందుతున్నాయని వ్యాఖ్యానించారు. రాజధాని భూములతో చంద్రబాబు భూ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రం అమరావతి నిర్మాణానికి రూ.2,500కోట్లు ఇస్తే.. నాలుగు భవనాలు కూడా కట్టలేదన్నారు. రాజధాని కోసం తీసుకున్న భూముల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. అమరావతి నిర్మాణం కోసం సేకరించిన విరాళాలు ఏమయ్యాయో చంద్రబాబు వెల్లడించాలని డిమాండ్ చేశారు.



*సోమవారం విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజకవర్గం పెందుర్తి మండల ప్రజా పరిషత్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ 20 వ అఖిల భారత పశుగణన కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించిన పెందుర్తి ఎంపిపి రెడ్డి వరలక్ష్మి ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి శ్రీనివాసరావు, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు, వెటర్నరీ డాక్టర్లు రాజరాజేశ్వరి , సందీప్ , జుశీతీస షేక్ రఫీ, సీడీపీఓ , పంచాయతీ కార్యదర్సులు పాల్గొన్నారు.*



*సోమవారం విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజకవర్గం పెందుర్తి మండలం రాంపురం పంచాయతీలో మృతి చెందిన రెడ్డి నాగరాజు కుటుంబసభ్యులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున రెండు లక్షల చంద్రన్న భీమా పరిహారంకు తక్షణ సహాయం ఐదు వేల రూపాయలు అందచేసిన పెందుర్తి ఎంపిపి రెడ్డి వరలక్ష్మి మరియు మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు ఈ కార్యక్రమంలో భీమా మిత్ర సంతోషి పాల్గొన్నారు.*

# పశుగణన పోస్టర్ ఆవిష్కరణ

నర్సీపట్నం: అఖిలభారత పశుగణన కార్యక్రమ పోస్టర్‌ను సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.గణేష్ మాట్లాడుతూ డిసెంబరు 31 వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రైతులు అందరూ సహకరించి పశువుల వివరాలుతెలియజేయాలని ఈ సందర్భంగా గణేష్ కోరారు. నర్సీపట్నం, గొలుగొండ పశువైద్యాధికారి డాక్టర్ బి.అశ్విని, చోద్యం పశువైద్యాధికారి డాక్టర్ ఏసుకుమారి, డాక్టర్ కోటేశ్వరరావు, గోపాలమిత్రలు, పశు మిత్రలు సిబ్బంది పాల్గొన్నారు.

## *9న ఆశ కార్యకర్తలు ఐటిడిఎ మద్దడి*

కొయ్యూరు : ఆశ కార్యకర్తల సమస్యలపై ఈ నెల 9వ తేదీన పాడేరు ఐటిడిఎ ముట్టడికి ఆశ కార్యకర్తలు తరలిరావాలని సిఐటియు మండల కమిటీ సభ్యులు ఎస్.సూరిబాబు అన్నారు. ఈ నెల 9వ తేదీన పాడేరు ఐటిడిఎ ముట్టడించి ఎదుర్కొంటున్న సమస్యలపై పిఒ దృష్టికి తీసుకువెళతామన్నారు. ఉద్యోగ భద్రత లేదని, టిఎ, డిఎలు కూడా ఇవ్వడం లేదన్నారు. వెంటనే అమలు చేయాలని సూరిబాబు డిమాండ్ చేశారు. ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని వెంటనే బకాయి పడ్డ జీతాలు వెంటనే చెల్లించాలన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG

ANAKAPALLE 'E' Procurement Short Tender Notice No.13/2018-19/EE-VIII/D6/Dt.01-10-2018

| | | |
|---|---|---|
| 01. | Number of Works | : 02 Nos |
| 02. | Total (ECV) Value | : Rs.14,86,825.00 |
| 03. | Down Loading Starting Date | : 01-10-2018 @ 10.00 PM |
| 04. | Down Loading End Date | : 08-10-2018 @ 2.30 PM |
| 05. | Last date of submission of Bid | : 08-10-2018 @ 3.00 PM |
| 06. | Date of opening Tenders | : 08-10-2018 @ 3.30 PM |

Note: For any other details required in respect of above tender notice, please contact EE-VIII before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in

For COMMISSIONER

# ఎంపీ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోది మాన్ కి బాత్ కార్యక్రమం



విశాఖపట్నం : విశాఖ ఎంపీ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోది మాన్ కి బాత్ కార్యక్రమం అందరూ వినేందుకు వీలుగా ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వైమానిక దళ విజయాలను, గాంధీజి శాస్త్రిజి ఆశయాలను, స్వచ్ భారత్ విశిష్టతను, సర్దార్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దివ్యాంగులు, స్కిల్ డవలప్‌మెంట్ విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, మహిళాసంఘాలు, వైద్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కొంతమంది ఇలా వారి సందేశం అందించారు.

1)దివ్యాంగుల సమూహంలో రామసుబ్బారావు అనే దివ్యాంగుడు మాట్లాడుతూ దివ్యాంగుల అభ్యున్నతికొరకు నరేంద్రమోది ప్రభుత్వం 10 ఎకరాల స్థలంలో ఆధునిక స్పోర్ట్స్ స్టేడియం మంజూరు చేసి దానికోసం 50 కోట్లు నిధులిచ్చారని కొనియాడారు.

2)మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థి విందుమతి మాట్లాడుతూ మహిళల ప్రగతికోసం ఉన్నతికోసం ప్రధానమంత్రి బేటీ బచావో - భేటీ పడావో పథకం ఉపయోగపడిందని తెలిపారు.

3)స్కిల్‌డవలవ్‌మెంట్ ట్రైనీ మంహేంద్రరెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ విభాగం కోసం అత్యధిక నిధులు కేటాయించిన నరేంద్రమోది ఆలోచన దేశ ప్రజల రక్షణే ముఖ్యమని అభినందనలు తెలిపారు.

3)మూగ బాలల ట్రాన్స్లేటర్ లక్ష్మి మాట్లాడుతూ ప్రధానమంత్రి స్వచ్ఛభారత్ కార్యక్రమం చాలా గొప్ప ఆలోచన అని ప్రశంసించారు.

ఎంపి డా.కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ అక్టోబర్ 31వ తేదీన ఉక్కు మనిషి సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని భారత ఐక్యత దివస్ కార్యక్రమంలో దేశమంతా స్వచ్ఛంధంగా పాల్గొని భారతీయుల ఐక్యత చాటాలని నరేంద్రమోది తెలిపారని హరిబాబుగారు చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పివి చలపతిరావు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు, యమ్.నాగేంద్ర, కేశవకాంత్ రాష్ట్ర బుద్ధా లక్ష్మీనారాయణ, రవికుమార్, నరేంద్రప్రకాష్, జిసి నాయుడు, పివి నారాయణరావు, సుహాసిని ఆనంద్ హాజరైనారు.

# విజయభాను సంపాదకీయం

## సార్వభౌమత్వాన్ని గౌరవించాలి

మాల్దీవుల ఎన్నికల్లో ప్రజాస్వామ్య భావనలకు ప్రతినిధిగా నిలిచిన ప్రతిపక్ష కూటమి అభ్యర్థి ఇబ్రహీం మహమద్ సోలిహ్ విజయం సాధించడం దక్షిణాసియా అంతటికీ శుభసంకేతంగా భావించవచ్చు. ఈ ఎన్నికలో రెండు కోణాలున్నాయి. ఒకటి అంతర్గతంగా దేశాధ్యక్షుడు అబ్దుల్లా యమీన్ నిరంకుశ పాలనకు సంకేతంగా నిలిచారు. మరోవైపు ప్రతిపక్ష కూటమి నిలిపిన సోలిహ్ ప్రజాస్వామిక చైతన్యాన్ని ప్రతిబింబించారు. అంతర్జాతీయ కోణంలో చూస్తే యమీన్‌కు చైనా మద్దతు ఉన్నది. సోలిహ్ సహజంగానే భారత్‌లోని ప్రజాస్వామిక వ్యవస్థతో భావసారూప్యం కలిగి ఉన్నారు. అందుకనే సోలిహ్‌కు అనుకూల ఫలితాలు వచ్చిన వెంటనే భారత్ స్పందించి శుభాకాంక్షలు తెలిపింది. రాజ్యాంగం ప్రకారం కొత్త అధ్యక్షుడు నవంబర్ 17వ తేదీన పదవీ బాధ్యత లు చేపట్టాలె. అప్పటివరకు యమీన్ గద్దెపై కొనసాగుతాడు. ఈలోగా యమీన్ తన నిరంకుశ పాలన కొనసాగించడానికి ఎత్తులు వేస్తే, అందుకు చైనా మద్దతు ఇస్తే, దేశంలో తీవ్ర సంక్షోభం తప్పదు. అంతర్జాతీయంగా హిందు మహా సముద్రంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారే ప్రమాదం కూడా ఉన్నది. యమీన్ విజ్ఞతతో ప్రజాతీర్పును గౌరవించి, ప్రభుత్వ మార్పిడి శాంతియుతంగా సాగేలా చూడాలె.

గల్ఫ్ ప్రాంతం నుంచి తూర్పు ఆసియా వైపు వెళ్లే సముద్రమార్గాలు ఉన్నందున ఈ ప్రాంతం కీలకమైందిగా మారింది. 2008లో మొదటిసారిగా ఎన్నికలు జరుగడంతో, మాల్దీవుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ నిలదొక్కు కుంటుందనే ఆశలు జనించాయి. కానీ 2012లో సైనిక తిరుగుబా టు జరిగింది. 2013లో వివాదాస్పద ఎన్నికల్లో యమీన్ అధికారం చేజిక్కించుకున్నాడు. ఇక నాటి నుంచి ప్రతిపక్ష నాయకులను, విరోధులను అందరిని జైలుపాలు చేశాడు. ఒక మాజీ అధ్యక్షుడు ప్రవాసంలో ఉంటే, మరో మాజీ అధ్యక్షుడు జైలులో ఊచలు లెక్కపెట్ట వలిసిన దుర్గతి పట్టింది. ప్రతిపక్ష నేతలను విడుదల చేయాలని తీర్పు ఇచ్చినందుకు ప్రధాన న్యాయమూర్తిని జైలులో పెట్టాడు. తాజా ఎన్నికల సందర్భంగా అనేక అక్రమాలకు పాల్పడ్డాడు. అయినప్పటికీ దాదాపు తొంభై శాతం ప్రజలు ఓటు వేశారు. ప్రతిపక్షాల కూటమి నేత సోలిహ్‌కు దాదాపు అరువై శాతం ఓట్లు వచ్చాయి. పోలీసు బలగాలు కూడా ప్రజాస్వామ్యానికి మద్దతు ఇస్తామని, శాంతియుత మార్పునకు సహకరిస్తామని ప్రకటించాయి. అయినప్పటికీ మాల్దీవుల్లో భారీ పెట్టుబడులు పెట్టిన చైనా మార్పునకు అంగీకరిస్తుందా? యమీన్ గద్దె దిగుతాడా అనే అనుమానాలున్నాయి. అంతా సక్రమంగా సాగి సోలిహ్ అధికారం చేపట్టినా, న్యాయ విభాగం, ఎన్నికల కమిషన్‌తో సహా ప్రజాస్వామిక వ్యవస్థలను మళ్ళా పాదుకొల్ప డానికి చాలా కృషి చేయవలసి వస్తుంది. ప్రతిపక్ష కూటమిలో భిన్న రకాల శక్తులున్నాయి. అందువల్ల సోలిహ్ తమ దేశం ప్రజాస్వామ్య మార్గంలో పయనించడానికి అంతర్జాతీయ మద్దతు అవసరమని అంటున్నారు

ఇటీవలికాలంలో నేపాల్ పరిణామాలు, ఇప్పుడు మాల్దీవుల్లో ప్రజల తీర్పు చైనాకే కాదు, భారత్‌కు కూడా కనువిప్పు కావాలె. నేపాల్ ప్రజలు అత్యంత ప్రయాస పడి ఉద్యమాలు జరిపి దేశ రాజకీయ వ్యవస్థను మార్చుకున్నారు. ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని కూడా నిర్మించుకున్నారు. అయితే భారత్ రాజ్యాంగంలో మార్పు లు చేయాలని ఒత్తిడి తెస్తూ ఆ దేశంలోకి సరుకులు రవాణా కాకుండా దిగ్బంధం చేయించిందనే ఆరోపణ ఉన్నది. మధేసి ప్రజలు సరుకుల రవాణాను అడ్డుకున్నారనేది పైకి కనిపిస్తున్నా, దీనివెనుక భారత్ ఉన్నదనే అభిప్రాయం నేపాల్ ప్రజలలో నాటుకపోయింది. దీంతో నేపాల్‌లో భారత వ్యతిరేక ప్రభుత్వం ఏర్పడ్డది. విదేశాంగ విధానంలో చైనా వైపు మొగ్గు స్పష్టంగా కనిపిస్తున్నది. గతంలోనూ భారత్ ఒత్తిడులు తెచ్చిన సందర్భాలు న్నాయి. అయినప్పటికీ నేపాల్‌ను భారత్ నుంచి విడదీసి చూడటం కష్టమయ్యేది. కానీ మోదీ హయాంలో పరిస్థితి చేజారిపోయింది. భూటాన్‌లో కూడా ఒకప్పటి మాదిరిగా భారత్ అనుకూలత లేదు. మరోవైపు చైనా శ్రీలంకలో పాగా వేసి అక్కడి రాజకీయాలను ప్రభావితం చేసింది. చైనా అనుకూలుడైన మహింద రాజపక్సే దేశాధ్యక్షుడిగా ఉన్నప్పుడు అత్యంత నిరం కుశంగా పాలించాడు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాచాడు. దీంతో ఆ తర్వాత ఎన్నికల్లో ఓడిపోయాడు. మాల్దీవుల్లో కూడా చైనా అనుకూలుడైన అబ్దుల్లా యమీన్ తన నిరంకుశ పాలన మూలంగా ఓడిపోకతప్పలేదు. ఈ నేపథ్యంలో భారత్ తన విదేశాంగ విధానాన్ని కొన్ని విలువల ప్రాతిపదికగా నిర్మించు కోవాలె. ఆయా దేశాల్లో ప్రజాస్వామిక వ్యవస్థలు నెలకొనాలని కోరుకోవాలె. ఆయా సార్వభౌమత్వాన్ని గౌరవించాలె. దీనివల్ల ఈ దేశాల్లో భారత్ పట్ల గౌరవం పెరుగుతుంది.

## నవరత్నాల పథకాలతోనే రాష్ట్రం అభివృద్ధి



గాజువాక: రాష్ట్ర వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్ ప్రవేశ పెట్టిన నవరత్నాల పథకాలతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పలనాగిరెడ్డి స్పష్టం చేసారు. సోమవారం 52వ వార్డు లో ఇంటిఇంటికి వైకాపా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా శ్రేణులు "రావాలి జగన్-కావాలి జగన్" నినాదంతో నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి ఆద్వర్యంలో వైకాపా జోరుగా ప్రచారం చేపట్టింది. ఈ సందర్భంగా తిప్పలనాగిరెడ్డి మాట్లా డుతూ రానున్న ఎన్నికలలో వైకాపా విజయం సాధించి అధికారం చేపట్టి నవరత్నాల పథకాలను అమలు చేస్తే రాష్ట్రాం అభివృద్ధి పథంలో దూసుకు పోవడం ఖాయమన్నారు. నవరత్నాల పథకం ద్వారా ప్రతీ పేదవాడికి లబ్ధి చేకూరే అవకాశం ఉందన్నారు. మోస పూరిత హామీలతో అధికారం చేపట్టిన తెదేపాకు రానున్న ఎన్నికలలో బుద్ధి చెప్పాలన్నారు. రానున్న ఎన్నికలలో ప్రతిపక్షనేత వైయస్ జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రాజానవెంకటరావు, రంబా నారాయణమూర్తి, శీరం రమా, కటికలకల్పన, నాగు, కడవల సింహాచలం, సన్యాసిరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 4వ తేదీ నుండి గ్రంథాలయ వార్షికోత్సవాలు

అచ్యుతాపురం: ఈ నెల 4వ తేదీ నుండి గ్రంథాలయ వార్శికోత్సవాలు ప్రారంభం కానున్నాయని సోమవారం గ్రంథాలయాధికారి దొడ్డి కోటేశ్వర్రావు తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ వివిద క్రీడలతో పాటు మేధా శక్తి సంబందించిన పరీక్ష పోటీలు నిర్వహించడానికి నివేదికను మండల విధ్యాశాఖాధికారి సీకె దేవరాయల్‌కు అందజేసారు. ఈ పోటీలలో విద్యార్థినీ, విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ప్రతిభను చూపాలన్నారు.

## విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఎంపికవడం హర్షనీయం

భీమునిపట్నం : అండర్ 14,17 జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీలలో సన్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా ఆనందంగా ఉందని సన్ స్కూల్ కరస్పాండెంట్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సన్ స్కూల్ లో అభినందన సభ ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ 17లో 10వతరగతి చదువు తున్న కె.రేవతి, 9వతరగతి చదువు తున్న విద్యార్థులు ఎస్.సోనాలి, జి.హర్షిత, ఎన్.సుబ్రహ్మణ్యం,ఆర్.వి.ఎస్. ఆదిత్యలు ఎంపికయినట్లు చెప్పారు. అదే విధంగా అండర్ 14లో 9వతరగతి విద్యార్థులు బి.భరత్,కె. మహేంద్ర, ఎం. గురుమనోహ్, ఎ.భవ్యశ్రీ,8వతరగతి విద్యార్థి యు.హేమ లత తదితరులు ఎంపికయినట్లు చెప్పారు. విద్యార్థు లంద రికీ నెట్ బాల్ లో మరింత శిక్షణ ఇవ్వాలని వ్యాయామ ఉపాధ్యాయులైన అరుణ్ కుమార్,రాజు, లక్ష్మీలకు చెప్పారు. అంతేకాకుండా ఉపాధ్యాయులను అభినం దించారు.

## చినరాజప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బుద్ద

అనకాపల్లి : అనకాపల్లికి చెందిన టీడీపీ నాయ కులు సోమవారం రాష్ట్ర హెూం శాఖామంత్రి నిమ్మకాయల చినరాజప్పను కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అమలాపురంలో జరిగిన కార్యక్రమానికి వెళ్లి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేసి సాలువాతో సత్కరించారు. రూరల్ జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి బుద్ధ నాగజగదీష్, ప్రముఖ వ్యాపార వేత్త, కాంగ్రేగుల గోపీ కృష్ణ, బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు పొలిమేర నాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## పాఠశాలల అదనపు భవనాలు సిద్ధం

రావికమతం : రావికమతం జిల్లా పరిషత్ బాలుర, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని అదనపు భవనాల నిర్మాణ పనులు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధమయ్యాయి. 2015లో రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంఎస్‌పా3 పథకం కింద రావికమతం జెడ్పీ హైస్కూల్‌లో అదనపు గదుల నిర్మాణానికి రూ.41.35 లక్షలు, బాలిక హైస్కూల్‌కు రూ.36.48లక్షలు, మేడివాడకు రూ.38.98 లక్షలు, కొత్తకోటకు రూ.14.50లక్షలు చొప్పున కేటాయిం చింది. ఈ నిధులతో ఒక్కో చోట రెండు అంతస్తుల్లో రెండు తరగతి గదులు, సైన్స్‌ల్యాబ్, లైబ్రరీ, కంప్యూటర్ గదులు నిర్మించాల్సి ఉంది. ఈ భవనాలు నిర్మాణం ఏడాది లోపు పూర్తి చేయాల్సి ఉండగా, మూడేళ్లు దాటినా పూర్తి కాలేదు. 2018 విద్యా సంవత్సరం ఆరంభం నాటికి భవన నిర్మాణాలు పూర్తి చేస్తామని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు చెబుతూ వచ్చారు. ఎట్టకేలకు భవనాలకు రంగులు వేశారు.

తలుపులు, కిటికీలు అమర్చాల్సి ఉంది. వీటిని కూడా త్వరలో ఏర్పాటు చేసి పాఠశాల భవనాలను వినియో గంలోకి తీసుకువస్తామని మండల విద్యాశాఖాధికారి అప్పారావు తెలిపారు.

## జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు ఈనెల 14 నుంచి

భీమునిపట్నం : ఈనెల 14 నుంచి 20 వరకూ 51 వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు జరుగుతాయని డిపిటేషన్ ఇక్కడ కు వచ్చిన గ్రందాలయ అధికారి బి.వి.ఎస్.రామారావు తెలిపారు.ఈ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఈ నెల 4 నెల వివిధ అంశాలపై పాటసాల స్థాయిలో పోటీలు నిర్వహించి అందులో గెలుపొదిన వారిని మండల స్థాయి జిల్లా మరియు జోనల్ స్థాయి పోటీలు పంపబడతామని తెలిపారు.

# సమయం

## ఊహల-పల్లకి

కల-కల-కల
కిల-కిల-కిల
కోకిలమ్మ కుహ: కుహ:లు చేశావె!
గల -గల -గల
గిల-గిల-గిల
గోదావరి నడకల్లా!
వోయిలు -వొలక బోసావె!
చల - చల- చల
చిల-చిల-చిల
వాన చినుకుల్లా!
వాలావే - నా ఒంటిపైనా! ...॥కల॥
జల-జల-జల
జిల-జిల-జిల
అంతర జాలం చూపించవే ఇకనైనా!
వేయనా!... తీయనా!
తియ్యనా!... వేయనా!
జమ చెయ్యనా!
నా ఆర్థిక లావాదేవీలు
నీ కుహ:రంలో
తేలనా!... ములగనా!
ములగనా!.. తేలనా!
తేలి - తేలి- ములగనా!
నీ నది నీటి మడుగులో
దల - దల - దల
డిల- డిల- డిల
దమరుకం మ్రోగించనా
నీ మదిలోనా! ...॥కల॥
బల - బల-బల
బిల-బిల-బిల
తిరిగానే - తిరిగానే నీ చుట్టూ బొంగరంలా!
ఓనాడు
పల - పల-పల
పిల- పిల- పిలా
నీ ఊహల- పల్లకిలో ఊగనా!
పిల్లన గ్రోవి మోగించనా! ఈనాడు ఇకపైనా! ...॥కల॥

...కవితా రచన
యల్:సిద్ధు
సెల్ నెం: 7702977293

# పంచాంగం

మాసం : భాద్రపద; తిథి : అష్టమి రా.12.26; ఆరుద్ర రా.11.02; ఉ.వ.8.22ల 9.53.

మంగళవారం 02-10-2018

**మేషం** : భాగ స్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. **వృషభం** :రావల సిన ధనం సకాలంలో అందుట వలన పొదుపు దిశగా మీ ఆలోచన లుంటాయి. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు. **మిధునం** : కోర్టు వ్యవహారాలు, స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి అందుకు తగిన ప్రోత్సాహం లభిస్తాయి. బంధుమిత్రుల రాకపోకలు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుస్తుంది. **కర్కాటకం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల ఓర్పు, నేర్పు వ్యవహరించ వలసివస్తుంది. స్త్రీలకు వాహనం నడుపుతున్నప్పుడు ఏకాగ్రత అవసరం. సోదరీ సోదరుల మధ్య అవగాహన కుదురుతుంది. బంధువుల కోసం ధనం విరివిగా వ్యయం చేయవలసివస్తుంది. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. **సింహం** : బంధువుల నుంచి ఒత్తిడి, మొహమాటాలు ఎదుర్కొంటారు. ఎదుటి వారిని అతిగా విశ్వసించటం మంచిది కాదని గమనించండి.. **కన్య** : నిరుద్యోగులకు ఇంటర్వ్యూల్లో ఏకాగ్రత ముఖ్యం. ముఖ్యమైన వ్యవహారాల్లో ఎదుటివారిని సలహా అడగడం మంచిదని గమనించండి. మీ జీవిత భాగస్వామి సలహా పాటించి లబ్ధి పొందుతారు. **తుల** : మీ సామర్థ్యానికి ఆశించినంత ప్రతిఫలం లభిస్తుంది. స్త్రీలు దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. **వృశ్చికం** : స్త్రీలు విలువైన వస్తువులు చేజార్చుకునే ఆస్కారం ఉంది. ఇళ్ల స్థలాలు, పొలాల అమ్మకంలో పునరాలోచన మంచిది. ఏజెంట్లకు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మినహా ఆర్థిక సంతృప్తిఉండదు. **ధనుస్సు** : పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. బంధు మిత్రులతో సఖ్యత నెలకొంటుంది. సోదరీ, సోదరులతో ఏకీభవించలేకపోతారు. **మకరం** :రాజకీయ నాయకులు సభలు, సమావేశాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. మీ సంతానం విద్య, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. వృత్తి, వ్యాపార రంగాల వారికి సదవ కాశాలు లభిస్తాయి. **కుంభం** : ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. వాతా ఎమవరణంలో మార్పు రైతులకు ఆందోళన కలిగిస్తుంది. వ్యవసాయ, తోటల రంగాల వారికి వాతావరణం అనుకూలిస్తుంది. **మీనం** :వ్యాపారాభివృద్ధికి అహ ర్నిశలు శ్రమిస్తారు. ఖర్చులు, చెల్లింపులలో ఏకాగ్రత వహించండి. అర్థాంతరంగా నిలిపి వేసిన పునఃప్రారంభమవుతాయి. ప్రముఖుల సహకారంతో మీ సమస్య పరిష్కారమవుతాయి.

# శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

సంకీర్తన

ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామినాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిని తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుబ్రహ్మణ్యేశ్వ రుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువ జామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్ర హ్మణ్యేశ్వరునికి సమర్పిం చడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగ లిపినది) తయా రుచేసి, కొబ్బరి కాయలు, అరటి పళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలు దేరుతారు. సుబ్ర హ్మణ్యేశ్వరుడు సర్పా కారుడు కావ డంవల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గు లతో అలం కరిస్తారు. అనంతరం, పాలు కోడి



గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబంధించిన వ్యాధులు దరిచేరవని నమ్ము తారు. అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు.

అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భా గ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లి విరి యాలని మనసావాచా అందరూ పూజిస్తారు. పార్వతీ పరమేశ్వరుల ప్రేమకు, అనుగ్రహానికి ఐక్యరూపం సుబ్రహ్మణ్య స్వామి. స్వామి అనే నాయ ధేయం కేవలం సుబ్రహ్మణ్యానికి సొంతం. దేవ సేనాధిపతిగా, సకల దేవగణాల చేత పూజ లందుకునే దైవం కుమారస్వామి అని పురాణాలు చెబు తున్నాయి. అలాంటి షణ్ముఖుని అనుగ్రహం పొందగలిగితే స్కంద పంచమి, కుమార షష్టి రోజున స్వామని పూజించాలి. కుమారస్వామని పూజిస్తే గౌరీశంకరుల కటాక్షం మనకు లభించినట్టేనని పురాణాలు చెబు తున్నాయి. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు.

జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలు స్తారు. ఇక సుబ్రహ్మణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. మయూర వాహనాన్ని అధిరోహించి కేళీ విలాసాన్ని ప్రదర్శించే ముఖం, పరమేశ్వరునితో జ్ఞానచర్చలు జరిపి ముఖం, శూరుడనే రాక్షసుని వదించిన స్వరూపానికి ఉన్న ముఖం, శరణు కోరిన వారిని సంరక్షించే ముఖం, శూలాయుధ పాణియై వీరుడిగా ప్రస్ఫు టమయ్యే ముఖం, లౌకిక సంపదల్ని అందించే ముఖం ఇలా ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. స్కంద పంచమి, షష్టి రోజుల్లో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకల సంపదలు, సుఖవంతమైన జీవితం చేకూరుతుందని పురో హితులు చెబుతున్నారు.

### ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు
## ఆనందపురం జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు



విశాఖపట్నం: అక్టోబర్ 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు లక్నోలో జరిగే ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ సైన్స్ విలేజ్ ప్రోగ్రాంలో పాల్గొనేందుకు ఆనందపురం జడ్‌పిహెచ్‌ఎస్‌లో చదువుతున్న తొమ్మిది మరియు పదవ తరగతి 10 మంది విద్యార్థులను డా.కంభంపాటి హరిబాబు గారు ఎంపిక చేసి రేపు విశాఖాపట్నం నుండి లక్నోకు పంపిస్తున్నారు. విద్యార్థులు వారిగ్రామంలో జరిగే అభివృద్ధి గురించి మరియు రాబోయే కాలంలో ఎటువంటీ సదుపాయలో కావాలో ఆ సదస్సులో పోస్టర్ రూపంలో ప్రదర్శించనున్నారు. ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు విద్యార్థులుతో పాటు ఆనందపురం జడ్‌పిహెచ్‌ఎస్ సైన్స్ టీచర్స్ కే.వ్.రావు . రవి ప్రసాద్, గురు శరవణన్ స్పార్క్ అసోసియేట్‌టు ఎం.పి హరిబాబు పాల్గొంటారు.

## 2వ తేదీ నుండి 15 వరకు
## లెప్రసీ వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం




విశాఖపట్నం: జాతిపిత మహాత్మా గాంధీ జయంతీ సందర్భంగా విశాఖపట్నంలో జిల్లాలో జాతీయ కుష్టు నివారణ కార్యక్రమంలో భాగంగా పెప్రసీ వ్యాధిగ్రస్తులను గుర్తించు కార్యక్రమం (ఎల్.సి.డి.సి.) జరుగుతున్నది. ఈ కార్యక్రమం ఈ నెల 2వ తేదీ నుండి 15 వరకు జరుపబడుతుందని మరియు జిల్లాలోని అన్ని గిరిజన, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఒక ఆశా కార్యకర్త మరియు ఒక స్వచ్ఛంద మగ కార్యకర్త కలిసి టీంగా ఏర్పటి రోజుకు ఇరవై నుండి ఇరవై ఐదు గృహ సందర్శనలు జరుపుతారని రెండు సంవత్సరాల వయస్సుపైబడిన వారిని పరీక్షించి వారి శరీరముపై స్పర్శలేని మచ్చలు, కాళ్ళు చేతులు బలహీనంగా ఉన్నవారిని, తిమ్మిరులు ఉన్నవారిని, శరీరంపై కణితులు ఉన్నవారిని గుర్తించి వ్యాధి నిర్ధారణ జరిగిన తరువాత మల్టీ డ్రగ్ తెరపి (ఎండటి) ద్వారా ఆరు నెలల ముందులు ఉచితంగా సరఫరా చేసి వ్యాధిని పూర్తిగా నయం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం జిల్లాలో విస్తృతంగా అమలుచేయుటకు జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని జిల్లా లెప్రసీ అధికారి డా॥ ఆర్. రమేష్ తెలిపారు. ప్రతీ గృహమును సందర్శించి పరిశీలించి మార్కింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరు ఈ కార్యక్రమానికి సహకరించి గాంధీజి కలలు కన్న కుష్టు వ్యాధిలేని సమాజ స్థాపనకు తోడ్పడాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి వారు ప్రజలను కోరుతున్నారు.

### మండపం గ్రామంలో స్కూలును సందర్శించిన వందేమాతరం పౌండేషన్ వ్యవస్థాపకులు

అన్నవరం: తూ.గో.జిల్లా శంఖవరం మండలం మండపం గ్రామంలో గల స్కూల్‌ని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్టాపకులు చిలుకూరి.రామ్ కుమార్ సందర్శించి విద్యార్థిని,విద్యార్దులతో ముచ్చటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి లో పదికి పది మర్కులు సాదించిన విద్యార్దులకు రెండువేల ఐదువందల రూపాయలు బహుమానం ఇస్తానని ప్రకటించారు. అనంతరం స్కూల్ పిల్లలకు గ్రౌండ్ కోసం ప్రపోజల్ పెట్టాలని ఉపాద్యాయులకు సూచించి,క్రీడా సామగ్రిని సమకూరుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జనరల్ సెక్రటరీ పడాల.నాగు, తవ్వల.నగేష్, బీజేపీ ఓబీసీ మోర్చ సప్పా.వీరబాబు, ఆవాల.ప్రసాద్ మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నరు.

## "స్వచ్ఛభారత్"లో ప్రజలు భాగస్వామ్యం కావాలి
### -హెచ్‌పిసియల్ ఇడి రామన్



గాజువాక: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'స్వచ్ఛభారత్' కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని అప్పుడే భారత దేశం స్వచ్ఛంగా ఉంటుందని హెచ్‌పిసియల్ విశాఖ రిఫైనరీ ఇ.డి.రామన్ స్పష్టంచేసారు. పారిశ్రామికప్రాంతం మల్కాపురంలో సోమవారం హెచ్‌పిసియల్ సంస్థ ఆద్వర్యంలో స్వచ్ఛభారత్ పక్షోత్సవాల సంధర్భంగా స్వచ్ఛభారత్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇ.డి.రామణ్ పాల్గొని జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమైన సమాజంకోసం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఇందులో ప్రతి ఒక్కరికి బాధ్యత ఉందని అన్నారు. అప్పుడే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. సమాజం ఆరోగ్యంగా ఉంటే దేశంఆరోగ్యంగా ఉంటుందని అందుకే భారత ప్రధాని నరేంద్ర మోది ఈ కార్యక్రమానికి అంత ప్రాధాన్యతనిస్తూ దేశంలో ప్రతీ చోట స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారన్నారు. జాతిపిత గాంధీజీ కలలు కన్న స్వచ్ఛభారత్ ను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసియల్ సంస్థ ప్రతినిధులు శర్మ, శ్రీరాములు, ఖాలీ, రత్నరాజు, రాంచంద్రన్, రాజారావు, జీవీయంసీ అధికారులు, స్థానిక ప్రభుత్వ పాఠశాల పిల్లలు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా ఇగ్నోలో చిత్రలేఖన పోటీలు
### స్వచ్ఛతయే సేవ ప్రధానాంశంగా పోటీలు

విశాఖపట్నం: ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) గాంధీజయంతిని పురస్కరించుకొని అక్టోబరు రెండవ తారీఖున ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో స్వచ్ఛతయే సేవ అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తూంది. ఈ పోటీలు కేవలం పాఠశాల విద్యార్థులకు రెండు కేటగిరీలలో నిర్వహిస్తారు. 5వ తరగతినుండి 8వ తరగతివరకు మొదటి కేటగిరీలోనూ, తొమ్మిది మరియు పదవ తరగతి విద్యార్థులకు రెండవ కేటగిరీలోనూ పోటీలు నిర్వహిస్తారు. విశాఖపట్నంలోని ఏ పాఠశాల విద్యార్థులైనా ఈ పోటీలలో పాల్గొనవచ్చు. ఈ పోటీలు స్వచ్ఛత దైవత్వానికి సమీపం మరియు పరిశుభ్ర పాఠశాల-పచ్చని పాఠశాల అనే అంశాలపై ఉంటాయి. ఆసక్తిగల విద్యార్థులు అక్టోబరు రెండవ తారీఖున ఉదయం పది గంటలకు ఎం.వి.పి.కోలనీ, ఉషోదయ కూడలిలోనున్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రం లో హాజరు కావాలి. వచ్చేటప్పుడు తప్పనిసరిగా తమ తమ పాఠశాల గుర్తింపుపత్రం తీసుకురావాలి. అలాగే పోటీకి సంబంధించి పెన్సిళ్లు, రంగులు ఎవరివి వారే తెచ్చుకోవాలి. తెలుపు డ్రాయింగ్ చార్టులు మాత్రమే ఇగ్నో అందిస్తుంది. విద్యార్థులలో పరిశుభ్రతపై అవగాహన పెంచడానికి మరియు వారి వారి జీవితాలలో స్వచ్ఛత ప్రమాణాలు పాటించడానికి ఇటువంటి పోటీలు దోహదం చేస్తాయని, వీలున్నంత యెక్కువమంది ఈ పోటీలలో పాల్గొని జయప్రదం చేయాలని ఇగ్నో ప్రాతీయ సంచాలకులు డా. ఎస్. రాజారావు కోరారు. మరిన్ని వివరాలకు ఉషోదయ జంక్షన్, ఎర్బీ కాలనీ లో వున్న ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రాన్ని 0891-2511200/300/400 ఫోన్ నంబర్స్ ద్వారా సంప్రదించవచ్చు.

## ఘనంగా వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి జన్మదిన వేడుకలు మాధవధారలో గల మౌళిక్యాజిల్స్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశాఖ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ నంబాళ్ళ ఈశ్వరరావు యువత ఉచితంగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా నంబాళ్ళ ఈశ్వరరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తాను ఎంతో కృషిచేసారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, జిల్లా మరియు నగర మహిళా అధ్యక్షులు గరికిన గౌరి, పీ వెంకటలక్ష్మీ పాల్గొన్నారు. ఉత్తర నియోజకవర్గం వార్డు అధ్యక్షులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పుష్పగుచ్చాలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కెవి బాబ, కె. సతీష్, సారిపిల్లి గోవింద్, పైడి రమణ, గుజ్జు వెంకటరెడ్డి, దుప్పడ శ్రీనివాసు, కె. రత్నకర్, చల్ల ఈశ్వరరావు, ఎ. గణేష్. పప్పల సునీత పాల్గొన్నారు.

## ఘనంగా నిమ్మకాయల చినరాజప్ప 65వ జన్మదిన వేడుకలు



పెద్దాపురం: రాష్ట్ర హెూంమంత్రి, ఉపముఖ్యమంత్రి పెద్దాపురం నియోజకవర్గం శాసనసభ్యులు ఆయన నిమ్మకాయల చినరాజప్ప 65వ జన్మదిన వేడుకలు స్థానిక క్యాంపుకార్యాలయంలో సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. మూడు మతస్తుల దీవెనలతో, కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మార్కెట్ కమిటీ సభ్యులు, సామర్లకోట మార్కెట్ కమిటీ ఎంపిపి గుడాల రమేష్, ముత్యాలరాజబ్బాయి, చైర్మన్ రాజా సూరిబాబురాజు, నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై చినరాజప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, పూలమాలలతో సత్కరించారు. పోలీసు సిబ్బంది డిఎస్‌పి సిహెచ్ రామారావు,డివిజన్‌స్థాయి సిఐలు, ఎస్ఐలు చినరాజప్పకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ గ్రంధాలయ వార్షికోత్సవాల పోటీల షెడ్యూల్ విడుదల

గొలుగొండ : నవంబర్ 14 నుంచి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గొలుగొండ శాఖ గ్రంథాలయ అధికారి ఎస్.వరలక్ష్మి తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా మండల స్థాయి పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల మండల, జిల్లా జోనల్ స్థాయిలో పోటీలు నిర్వహించబడతాయన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు సబ్ జూనియర్, సీనియర్ విభాగాలతో పాఠశాల స్థాయిలో అక్టోబర్ 4న మండల స్థాయిలో అక్టోబర్ 25న జిల్లా స్థాయిలో అక్టోబర్ 28న జోనల్ స్థాయిలో నవంబర్ 4న పోటీలు జరుగుతాయని అన్నారు. సబ్ జూనియర్ విభాగంలో 4, 5 తరగతుల వారికి స్టోరి, స్టోరీ లైటింగ్, పాటలు, చిత్రలేఖనం, పద్యములు, జూనియర్ విభాగంలో 6, 7 తరగతులు వారికి క్విజ్, వ్యాసరచన వక్తృతము, లఘు నాటిక, చిత్రలేఖనం, సీనియర్స్ విభాగంలో 8, 9, 10 తరగతుల వారికి క్విజ్, వ్యాసరచన, వక్తృతం, లఘునాటిక, పుస్తక సమీక్ష తదితర అంశాలలో పోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. విజేతలకు బహుమతులు నవంబర్ 20న ముగింపు సభలో అందజేస్తామన్నారు. వరాలకు 9491214227 నెంబరుకు సంప్రదించాలన్నారు.

## ఆగుమెంటెడ్ రియాలిటీ దేశంలోనే తొలసారి



విశాఖపట్నం: నిర్మాణ రంగానికి సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారిందని, 3డి టెక్నాలజీ భవన నిర్మాణ రంగానికి కొత్త బాటలు వేసిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్గీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాసు తెలిపారు. సీతమ్మధారలో నూతనంగా ఏర్పాటుచేసిన వి-ఇన్ఫినైట్ సంస్థను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన వ్యవస్థాపకునికి శుభాకాంక్షలు తెలియజేసారు. 'వి-ఇన్ఫినైట్' అందిస్తున్న టెక్నాలజీ నిర్మాణ రంగంలో కీలకం కానుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అగుమెంటెడ్ రియాలిటీ అనే నూతన పరిజ్ఞానాన్ని భవన నిర్మాణరంగంలో దేశంలో తొలిసారిగా అందిస్తున్న ఏకైక సంస్థ వి-ఇన్ఫినైట్ అని వ్యవస్థాపకులు ఎ.వి. వర్మ తెలిపారు. దుబాయ్ మరియు పలు అంతర్జాతీయ కంపెనీలతో పనిచేస్తున్న అనుభవమున్న సంస్థఅని ఆయన తెలిపారు.

## పశుగాణాంకాల ఆధారంగానే పాడిపశువుల సంక్షేమ పథకాలు మంజూరు



అనంతగిరి: పశుగాణాంకాల ఆధారంగానే మండలంలోని పాడిపశువులకు సంబంధించి సంక్షేమ పథకాలు మంజూరు జరుగుతాయని మండలపరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ రామన్ అభిప్రాయ పడ్డారు మండలంలో గల పశువైద్య కేంద్రంలో సోమవారం పశువుల గణణపై పోష్టర్లను అనంతగిరి మండల ప్రజాపరిషత్ అద్యక్షురాలు గుజ్జెలపైడితల్లి జిల్లా పరషత్ ఉపాద్యక్షుడు కొట్యాడ అప్పారావు విడుదల చేసారు మండలంలోని రైతు లందరూ తమ పశువుల వివరాలను తెలుపాలని పశువైద్యాధికారి డాక్టర్ అనీల్ అన్నారు ఈవివరాలు తెలుపడంవలన పశుగణణ నమోదు మాత్రమే కాకుండా రైతులకు ఉపయోగపడే ప్రత్యేక పథకాలు రూపొందించి గిరి రైతులకు మేలు చేకూరుతుందని కనుక ప్రతి రైతు తమవద్ద ఉన్న పశువుల వివరాలు తెలుపాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు అంటిపర్తి బుజ్జిబాబు వీరమల్లశివశంకర్రావు జంప్రంగిదేవుడు పాల్గొన్నారు.

## పారిశుధ్య సమస్యలపై ఎమ్మార్వోకి వినతి పత్రము సమర్పించిన బీజేపీ నాయకులు



అన్నవరం : తూ.గో.జిల్లా శంఖవరం మండలం తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో అధ్యక్షతన జరిగిన ప్రజావాణీలో పారిశుధ్యము సమస్యల పైన శంఖవరం మండలం నాయకులు ఎమ్మోర్వోని కలసి ఒక వినతి పత్రము ఇచ్చారు. వివరాల్లోకి వెళితే అన్నవరం నుండి మండపం వెళ్లేదారిలో ఇటుకబట్టీ పరిసర ప్రాంతాలలో గ్రామంలో సేకరించిన చెత్త మొత్తాన్ని ఎటువంటి అనుమతులు గాని, తీర్మానంగాని రాకుండా అనధికారికంగా వేస్తున్నారు అని ఈ విషయంపై పంచాయతి సెక్రటరీ వారి దృష్టికి పలుమార్లు తెలియజేయడం జరిగింది అని అయినా సరే పంచాయతీ వారు ఏ విధమైన చర్యలు లేకపోగా ఆ చెత్తను అక్కడే మంట పెట్టి ఎవరికీ ఏ సంబంధం లేదు అన్న విధంగా చెత్తను అక్కడే విడిచి మంట పెట్టి పని వారు వెళ్లిపోతున్నారని ఆ మంట వల్లవచ్చే పొగ కారణంగా ఆ దారిన వెళ్ళే వారికి అనేక అనారోగ్యాలు సంభవిస్తున్నాయని దీనితో పాటు తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతుందని కావున అదారిన వెళ్ళడానికి చాల ఇబ్బంది పడుతున్నారు అని అదేవిధంగా నెల్లిపూడి సెక్రటరీ స్దానిక ప్రజలకు అందుబాటులో ఉండటం లేదు అని,కొంతంగి గ్రామంలో త్రాగు నీరు సమస్య ఉంది అని దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని శంఖవరం మండల బిజెపి నాయకులు ఎమ్మోరో శ్రీమతి సుజాత గార్కి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.దీనిపై ఎమ్మార్వో శ్రీమతి సుజాత స్పందించి వీలైనంత తొందరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శంఖవరం మండల ప్రదాన కార్యదర్శి పడాల.నాగు,జిల్లకమిటీ మెంబర్ బాలుదొర, కర్రీ.వీరబాబు తదితరులు పాల్గొన్నరు.

## ఓల్డేజ్ హెూమ్‌లో ఘనంగా ప్రపంచ వృద్దుల దినోత్సవం

రావులపాలెం: తల్లిదండ్రులు పిల్లలను ఏవిధంగా పెంచి పోషించి ఒకవృద్ధిలోకి తీసుకువస్తున్నారో అదేవిధంగా పిల్లలు తల్లిదండ్రులను సైతం అదేవిధంగా చూడవలసిన బాధ్యత ఖచ్చితంగా ఉందని కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి కె. సత్యకుమారి అన్నారు. ప్రపంచ వృద్దుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సిఆర్‌సి ఓల్డేజ్ హెూమ్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు సిఆర్‌సి ఓల్డేజ్ హెూమ్ అధ్యక్షులు మల్లిడి కనికిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి కె. సత్యకుమారి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పిల్లలు ఎవరైనా తల్లిదండ్రుల పట్ల నిర్లక్షంగా వ్యవహరించినట్లయితే సెక్షన్ 125 సిఆర్‌పిసి క్రింద భరణం అడిగే హక్కు తల్లిదండ్రులకు చట్టం కల్పిస్తుందని తెలిపారు. నేటి తరానికి విజ్ఞానంతోపాటు, సంపద పెరుగుతోందని, అయితే తలిదండ్రులను మాత్రం మర్చిపోతున్నారని సిఆర్‌సి అధ్యక్షులు కనికిరెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, బార్ సెక్రటరి అల్లు భాస్కరరావు, బి. బాల ప్రతాప్, ఏఎస్సై ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# బడాచోరు...దగాకోరు





**మొదటి పేజీ తరువాయి**

పెద్దమమనిషి అధికారంలో ఉండి ఇంకా పరిస్థితి అలాగే ఉందంటే దాని అర్థమేమిటో ప్రజలు గమనించాలన్నారు.

ముద్దాయి..జైలు:

సభలో ప్రసంగిస్తూ జగన్ ఒక కథని చెప్పారు.

ఒక ముద్దాయిని కోర్టుకు తీసుకు వచ్చి బోనులో నిలబెట్టారు. వాడు., అదే పనిగా బాబూ నేను తల్లిదండ్రులు లేని వాడ్ని నన్ను ఒదిలేయండని గావుకేకలు పెడుతున్నాడు. ఎంతసేపో అలా రోధిస్తున్నాడు. ఇంతలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వచ్చాడు. అతన్ని గదమాయించాడు. అయినా వినకుండా ఏడుపు ప్రారంభించాడు. జడ్జిగారు వచ్చారు. ఆ వ్యక్తి అంతలా ఏడుస్తూ నాకు తల్లిదండ్రులు లేరు ఒదిలిపెట్టండని ఏడుస్తున్నాడు..ఇంతకీ అతను చేసిన నేరమేమిటని అడిగారు. దానికి పి.పి. బదులిస్తూఅతను తన త్లిదండ్రులను హత్య చేశాడని తెలిపారు. అలాగే ఉంది మన పెద్దమనిషి చంద్రబాబు పాలన అన్నారు.

ముందు మట్టి తిన్నాడు...తర్వాత ఇసుక మాఫియా..తర్వాత బొగ్గు...తర్వాత భూములు తర్వాత కరెంట్ ఇలా వేల లక్షల కోట్లు తండ్రి కొడుకులూ కలిసి దోచుకున్నారు. ప్రత్యేక హెూదా కోసం వద్దని ఒకసారి..ప్యాకేజీ అని ఒకసారి..అక్కడ బిజెపితో కుమ్మక్కు ఇది వ్యవహారం అని తెలిపారు.ఎన్టీఆర్‌కు వెన్ను పోటు పొడిచి మరలా ఎన్నికలు వచ్చేసరిఇ అతని దండవేసి నివాళులు అర్పించినట్లు ఫోజులు ఇస్తారు. లెంగాణాలో ఒక ఎం ఎల్‌సి గెలవడానికి లంచాలు ఇస్తూ వీడియోలకు దొరికిన వారిపై ఏ ఛార్జిషీటు ఉండదు.

కారణం బిజెపితో మాకు స్నేహమని మాహాటంగా రాంనాథ్ సింగ్ ప్రకటించడం అందరికీ తెలిసిందే!

# రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో ఎగుమతులలో వృద్ధి

## గీతంలో వాణిజ్య మంత్రిత్వశాఖ సహాయి డైరక్టర్ వెల్లడి



సాగర్‌నగర్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పలు విధానపరిమైన నిర్ణయాలు ఈ ప్రాంతం నుంచి ఎగుమతులు వృద్ధి చెందడానికి దోహదపడుతున్నాయని భారతప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వశాఖ విదేశీ వాణిజ్య విభాగం సహాయ డైరక్టర్ డాక్టర్ బి.పున్నం కుమార్ వెల్లడించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) శాఖ సోమవారం 'నిర్యత్ బంధు' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉత్తరాంధ్రతో పాటు ఉభయ గోదావరి జిల్లాల నుంచి సముద్ర ఆహర ఉత్పత్తులు, ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమల ఉత్పత్తులు, వ్యవసాయి ఆధార ఉత్పత్తులు ఇటీవలి కాలంలో ఎక్కువగా ఎగుమతి అయ్యాయని పేర్కొన్నారు. అరుకు కాఫీ యురోఫియన్ దేశాలకు ఎగుమతి అవుతోందన్నారు. ఉత్తరాంధ్రతో పాటు ఉభయగోదావరి జిల్లాలలో 36 మంది స్టార్ ఎగుమతిదారులు ఉన్నారని వీరందరికీ పలు రాయితీలు లభిస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎగుమతులను ప్రోత్సహించ ాడానికి తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. వాణిజ్య పన్నుల శాఖ జిఎస్‌టి పన్నుల విభాగం డిప్యూటీ కమీషనర్ హరిరెడ్డి మాట్లాడుతూ ఏకీకృత పన్నుల విధానం ద్వారా ఉత్పత్తిదారులతో పాటు కొనుగోలుదారులకు ప్రయోజనం చేకూరుతోందన్నారు.ఎగుమతిదారులకు జిఎస్‌టి పరంగా కలిగే పన్ను మినహాయింపులను వివరించారు. ఎక్స్‌పోర్టు క్రెడిట్ గ్యారంటీ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా విశాఖ శాఖ మేనేజర్ జె.సుధాకర్ మాట్లాడుతూ ఉత్పత్తి ఆయిన సరకులను, వస్తువులను వివిధ దేశాలలోకి ఖాతాదారులకు ఎగుమతి చేసే సందర్భాలలో భీమా అవసరాన్ని వివరించారు. కార్యక్రమ కోఆర్డినేటర్, గీతం అంతర్జాతీయ వాణిజ్య విద్యావిభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాధా రఘురామ పాత్రుని మాట్లాడుతూ దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో ఆధికశాతం 53.66 మేర సేవారంగం నుంచి లభిస్తోందన్నారు. చైనాలో 44.44 శాతం పారిశ్రామిక ఉత్పత్తులు జిడిపిలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ 'మేక్ఇండియా ' విధానాన్ని యువత ఉపయోగించకుని పారిశ్రామిక వేత్తలుగా తయారు కావాలని సూచించారు కార్యక్రమంలో గీతం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్ఆర్ఎస్ సత్యనారాయణ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ విద్యార్థి విభాగం కోఆర్డినేటర్ భానుకిరణ్ తదితరులు పాల్గొనానరు.

# బాలయోగికి గీతం ఘన నివాళి



సాగర్‌నగర్ : పార్లమెంటు మాజీ సభ్యులు, లోక్‌సభ స్పీకర్ స్వర్గీయ జి.ఎమ్.సి బాలయోగి జయంతిని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గీతం ఆవరణలోని బాలయోగి కళాప్రాంగణం లో గల విగ్రహం వద్ద వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొపెసర్ ఎమ్.పోతరాజు, ఇనిస్టట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షిలా పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ బాలయోగి అట్టడుగు వర్గాల ప్రజల అభివృద్దికి కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో గీతం అధ్యాపకులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీజేఐ దీపక్ మిశ్రాకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం

## గతం ఆధారంగా తీర్పులు ఇవ్వలేదు: సీజేఐ దీపక్ మిశ్రా

న్యూఢిల్లీ : ప్రజల గత చరిత్ర, నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని తానెప్పుడూ తీర్పు ఇవ్వలేదని, కేవలం వారు చేసిన చర్యలనే ప్రామాణికంగా తీసుకుంటానని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ దీపక్ మిశ్రా అన్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సీబీఏ) సోమవారం సాయంత్రం సీజేఐ దీపక్ మిశ్రాకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించింది. భారత అటార్నీ జనరల్ సహా ఇతర సీనియర్ న్యాయమూర్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ప్రసంగిస్తూ సీజేఐ జస్టిస్ దీపక్ మిశ్రా ఉద్వేగానికి లోనయ్యారు. ప్రజలు (నిందితుల) గత నేపథ్యం, చరిత్ర లాంటి విషయాలకు తానెప్పుడూ ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు. కేవలం కేసు విషయంలో వారు చేసిన చర్యలు, సాక్ష్యాలు ఆధారంగా తీర్పు వెల్లడించేవాడినని తెలిపారు. నిజాలకు ఎలాంటి రంగు ఉండదని, అలాగని తయారుచేస్తే కనిపించేది కాదని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని న్యాయవ్యవస్థలు అన్నింటిలో భారత న్యాయవ్యవస్థ అత్యంత విలువైనదని, బలమైనదని పేర్కొన్నారు. న్యాయానికి (నిజానికి) మానవ రూపం ఉంటుందని తాను కచ్చితంగా చెప్పగలనన్నారు. జూనియర్ న్యాయమూర్తులు సీనియర్ల అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. బార్ కౌన్సిల్‌లో ఎన్నో విషయాలు నేర్చుకుని ఈ స్థాయికి ఎదిగానని చెప్పారు. ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు భంగం వాటిల్లకుండా నూతన న్యాయమూర్తులు మసలుకోవడం ఉత్తమమని సూచించారు. కాగా, భారత 45వ సీజేఐగా 2017 ఆగస్టు 28న బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ దీపక్ మిశ్రా మంగళవారం (అక్టోబర్ 2న) పదవీ విరమణ చేయనున్నారు. అక్టోబర్ 3న జస్టిస్ రంజన్ గొగోయ్ 46వ సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్నారు. సీనియారిటీ సంప్రదాయాన్ని గౌరవిస్తూ జస్టిస్ దీపక్ మిశ్రా తన తర్వాతి సీజేఐగా జస్టిస్ రంజన్ గొగోయ్‌ను సిఫారసు చేసిన విషయం తెలిసిందే.

# రానున్నది రాజన్నారాజ్యం...

## జగనన్న వస్తున్నాడు నవరత్నాలు తెస్తున్నాడు

## దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి





అల్లిపురం : విశాఖ దక్షిణ నియోజక వర్గంలోని 29వ వార్డ్ వైయస్ఆర్ సీపీ అధ్యక్షురాలు తోట పద్మావతి ఆధ్వర్యంలో జగన్ రావాలి... జగన్ కావాలి ఇంటిఇంటికి నవరత్నాలు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంనికి ముఖ్యఅతిథిగా వైయస్ఆర్ సీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి హాజరై వార్డు పరిధిలోని అల్లిపురం, కొబ్బరితోట, అచ్యం పేట, చాకలివీది, చిన దుర్గాలమ్మ గుడి సందు గల ఏరియాల్లో ఇంటిఇంటికి వెళ్లి జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు గురించి ప్రజలకు వివరించారు. వార్డ్ పర్యటనలో వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యలను, వీదుల్లో మంచినీటి కొలయిలు సరిగ్గా రావడం లేదని నీటి సమస్య పరిష్కారం చేయాలని డాక్టర్ పీవీ రమణమూర్తి కి తెలియజేశారు. ప్రజల సమస్యలు విన్న డాక్టర్ పీవీ రమణమూర్తి మాట్లాడుతూ రానున్నది రాజన్నారాజ్యం మీ కష్టాలు తీర్చడానికి జగనన్న వస్తున్నాడు ఎవరికి ఏ కష్టం రానీయాడు అంటు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ, నగర మహిళ అధ్యక్షురాలు గరికన గౌరి, నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, మైనారిటీ సెల్ షరీఫ్, 29 వార్డ్ అధ్యక్షురాలు తోట పద్మావతి, ఎస్సీ సెల్ నాయకుడు దేవా, స్థానిక నాయకుడు రమణ, అధిక సంఖ్యలో మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# రూ.637కోట్ల నీరవ్ ఆస్తులను జప్తు చేసిన ఈడీ

దిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకులో భారీ మోసానికి పాల్పడి దేశం విడిచి పారిపోయిన ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ కేసులో ఈడీ తాజాగా మరిన్ని చర్యలు తీసుకుంది. నీరవ్, ఆయన కుటుంబసభ్యులకు చెందిన దాదాపు రూ.637కోట్ల ఆస్తులను జప్తు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడించింది. భారత్ సహా ఐదు దేశాల్లో ఉన్న ఈ ఆస్తులను ఈడీ స్వాధీనం చేసుకుంది. భారత్, యూకే, అమెరికాల్లోని స్థిరాస్తులు, ఆభరణాలు, ఫ్లాట్లు, బ్యాంకు బ్యాలెన్స్‌లు, తదితర ఆస్తులను జప్తు చేసినట్లు చెప్పింది. దర్యాప్తులో భాగంగా భారత ఏజెన్సీలు విదేశాల్లోని నిందితుల ఆస్తులను జప్తు చేసిన కేసులు చాలా అరుదు.

మనీలాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్ఏ) ఆధారంగా కేంద్ర దర్యాప్తు సంస్థ నుంచి వచ్చిన వివిధ ఆదేశాల మేరకు నీరవ్ ఆస్తులను జప్తు చేసినట్లు ఈడీ వెల్లడించింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఆదిత్య నానావటిపై ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసులు కూడా జారీ అయినట్లు తెలిపింది. పంజాబ్ నేషనల్ బ్యాంకులో మోసానికి పాల్పడిన కేసులో వజ్రాల వ్యాపారులైన నీరవ్, మెహుల్ ఛోక్సీలు ప్రధాన నిందితులుగా ఉన్నారు.

# నాపై కుట్రపూరితంగానే దాడులు: ఉదయ్‌సింహ



హైదరాబాద్: ఆదాయ పన్ను శాఖ అధికారుల ఎదుట ఉదయ్‌సింహ, సెబాస్టియన్ విచారణకు హాజరయ్యారు. గత బుధవారం కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో పాటు సెబాస్టియన్, ఉదయ్‌సింహ నివాసంలో అధికారులు దాడులు జరిపిన విషయం తెలిసిందే. రేవంత్ సోదరుడు కొండల్‌రెడ్డి ఇంట్లోనూ సోదాలు జరిపారు. అయితే, ఈ రోజు విచారణకు ఆ ముగ్గురూ హాజరు కావాలని అధికారులు సూచించడంతో బషీర్‌బాగ్‌లోని ఐటీ కార్యాలయంలో ఉదయ్‌సింహ, సెబాస్టియన్ విచారణకు హాజరయ్యారు. విచారణ పూర్తిచేసిన అధికారులు ఈ నెల 3న మరోసారి హాజరు కావాలని ఉదయసింహకు సూచించారు. ఈ సందర్భంగా ఉదయ్ సింహ మాట్లాడుతూ.. తనను, తన కుటుంబ సభ్యుల్ని ఐటీ దాడుల పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. నాగోల్ జైపురి కాలనీలో తన సోదరుడి ఇంట్లో సోదాలపై ఐటీ అధికారులను అడగ్గా.. ఎలాంటి సోదాలు చేయలేదని వారు బదులిచ్చారన్నారు. అయితే, సోదాలకు వచ్చింది నకిలీ అధికారులుగా తాను అనుమానిస్తున్నానన్నారు. సోదాలు జరిపింది కేసీఆర్ మనుషులని తనకు అనుమానంగా ఉందని వ్యాఖ్యానించారు. తనపై కుట్ర పూరితంగానే దాడులు చేస్తున్నారని ఉదయ్‌సింహ ఆరోపించారు.







# నేతల హత్యలకు సి.ఎం. జవాబుదారీ

## వైయస్సార్ సిపి రాష్ట్రప్రధాన కార్యదర్శి భూమన కరుణాకరరెడ్డి



విజయనగరం: అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరిసోమల హత్యల వెనక తెలుగు దేశానికి చెందిన ఎంపిటీసి మండల స్థాయి నాయకులున్నారని పత్రికా కథనాలు వెలువడి నందున ఆహత్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాద్యత వహించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్వి భూమన కరుణాకరరెడ్డి ఆరోపించారు. టిడిపి అనుబంధ పత్రికలో ఈ హత్యలో టిడిపినేతల హస్తం ఉందని వార్తరావడం దీనిని దృవీకరిస్తొందన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్.కె.అతిధి గృహంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మావోయిస్టులకు టి.డి.పి.నేతలు ఉప్పందించినందునే కిడారి, సివేరి హత్యకావింప బడ్డారని ఆయన పొర్కొన్నారు.ప్రజా ఉద్యమనాయకుడు వంగవీటి మోహన్‌రంగాను చంద్రబాబునాయుడే హత్యయేయించారని నాటి హెూమ్ మంత్రి చేగొండి హరిరామజోగయ్య బహిరంగా ప్రకటించారని కరుణాకరరెడ్డి గుర్తు చేశారు. ఐ.ఏ.ఎస్.అధికారి రాఘవేంద్రరావు హత్య వెనక చంద్రబాబు హస్తం ఉందని అప్పట్లో ప్రచారం జరిగిందన్నారు. చంద్రబాబు తన పార్టీ కార్యకర్తలుతో తునిలో రత్నాచల్‌ఎక్సు ప్రెస్‌ను తగలబెట్టించి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీపై నెట్టి తనను అందులో ఇరికించే ప్రతయ్నం చేసారన్నారు. తనపై చేసిన రైలు దగ్ధం సంఘటనలో తనను లోతుగా విచారించితే నిర్ధోషిగా తేలిందన్నారు. వారిని అంతమొందించడం ఆయన నైజమన్నారు. చంద్రబాబునాయుడు ప్రమేయమున్న సంఘటనలలో విచారణలను నిలిపి వేయడమో, ప్రక్కదారి పట్టించడమో జరుగుతుందని ఇందులో భాగమే తుని రత్నాచల్ రైలు దగ్ధం కేసు ఒకటన్నారు.అరకు హత్యత విచారణను కూడా తన పార్టీనాయకులు ప్రమేయమున్న చంద్రబాబు నాయుడు పక్కదారి పట్టించవచ్చని కరుణాకరరెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. అబద్ధపు ఐక్యరాజ్య సమతిలో తాను ప్రసంగించినట్లు ఫొజులు కొట్టిన చంద్రబాబు అరకు హత్యలుతో బెంబేలత్తి పోయార న్నారు. కిడారి సర్వేశ్వరరావును అడ్డుతొలిగించి, వేరొకరికిని ఎమ్మెల్యేగా చేయాలన్న తలంపుతోనే చంద్రబాబు తన పార్టీనాయకుల ప్రమేయంతో ఈ ఇరువురిని హత్య చేయించినట్లు ఆయన తీవ్రంగా విమర్శించారు. విశృంఖుల రాజకీయ లబ్ధికోసం ఆయన ఎంతకైనా తెగిస్తారన్నారు. ప్రజాఉద్యమాలను సైతం అణచి వేస్తున్నారన్నారు. పోలీసు యంత్రాంగం, నిఘా విభాగాలు చంద్రబాబునాయుడు కనుసన్నల్లో పనిచేస్తున్నాయని ఆయన పేర్కొంటూ నిఘా విభాగం పోతుందన్నారు. అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావును చంపిన మావోలు పార్టీ మారడానికి ఎంత తీసుకున్నావని సర్వేశ్వరరావును ప్రశ్నిస్తే 12కోట్లు తీసుకున్నానని సర్వేశ్వరావు చెప్పడం చూస్తుంటే వైసిపి నుండి టిడిపిలో చేరిన ఎమ్మెల్యేలందరిని పశువులు మాదిరిగా చంద్రబాబుకొనుగోలు చేశారని అర్ధమయిందన్నారు. మైనింగ్, గంజాయి రవాణాకు తెలుగుదేశం సహకరిస్తుందని అరకు సంఘటనను బటిష్ట అర్ధమవుతుందన్నారు. ప్రజాస్వామ్యవాదులంతా ఇటువంటి సంఘటనలను చంద్రబాబు హింసాయుతుపాలనను ఖండించాలని భూమన కరుణాకరరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# 702 మంది గీతం విద్యార్థులకు ఉద్యోగాలు



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రాంగణ నియామకాలలో సత్తాను చాటారు.గత నెల రోజులుగా జరుగుతున్న వివిధ కంపెనీల ప్రాంగణ నియామకాలలో గీతం విశాఖ ప్రాంగణం నుంచి పెద్ద ఎత్తున 702 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించి రికార్డు నెలకొల్పారు. ప్రముఖ ఐటి సంస్థ మైక్రోసాఫ్ట్, డెలాయిట్, ఎన్‌సిఆర్, టిసిఎస్, ఎక్సెంచూర్, స్టేట్ స్ట్రీట్, ఇన్ఫోమేటికా, వేల్యూల్యాబ్స్, ఇన్‌వెనియో, మూసిగ్మా ఈ ప్రాంగణ నియామకాలను చేపట్టాయని గీతం ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థులకు మైక్రోసాఫ్ట్ ఒకొక్కరికి రూ.10.5 లక్షల రూపాయిల వార్షిక వేతనానిప్రకటించింది.

టిసిఎస్ సంస్థ డిజిటల్ విభాగానికి రూ 7.లక్షల ప్యాకేజీని ప్రకటించింది. డెల్లాయిట్ గ్లోబల్ అప్లికేషన్ స్టూడియోకు ఎంపికయిన విద్యార్థులకు రూ. 6.2 లక్షల వార్షిక వేతనం అంద చేయనున్నట్లు ఆసంస్థ వెల్లడించింది. ఎన్‌సిఆర్‌కు ఎంపికయిన విద్యార్థులకు రూ.6.5 లక్షల రూపాయల చోప్పన వార్షిక వేతనం లభించనుంది.ఎక్సెంచూర్ సంస్థ రూ 4 లక్షల వార్షిక వేతనాన్ని అదించనుంది. రానున్న రెండు నెలలో మరికొన్ని కంపెనీలు గీతంలో ప్రాంగణ నియామకాలకు రానున్నాయని ట్రైనింగ్ ప్లేస్ మెంట్ అధికారి కమాండర్ గురుమూర్తి గంగాధరన్ తెలిపారు.కాగా ప్రముఖ సంస్థలకు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు అభినందించారు.

# ఘనంగా శాంతి నగర్ వినాయక అనుపు మహోత్సవం



అనకాపల్లి : స్థానిక గవరపాలెం శాంతినగర్‌లో శాంతినగరం యూత్ సభ్యులు నిర్వహించిన వినాయక ఉత్సవాలు రాత్రితో ఘనంగా ముగిసాయి. ఈసందర్భంగా స్థానిక యువకులు పౌరాణిక వేషదారణ చేపట్టి నిమజ్జన ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా తెలుగుదేశం పార్టీఅర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, రాంబుజ్జి పాల్గొని, అనుపు మహెూత్సవాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ యువత ఇలాంటి భక్తి భావం వ్యక్తం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈసందర్భంగా వివిధ వేషదారణలో ఉన్నవారిని సురేంద్ర అభినందించి షీల్డు బహుకరించారు.

అనంతరం లడ్డూ వేలాన్ని కూడా సురేంద్ర దక్కించుకుని పురజనులకు ఆయన పంపిణీ చేసారు.

అనంతరం పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి, శారదానదిలో నిమజ్జనం చేసారు. ఈ కార్యక్రమంలో రాపేటి సత్యనారాయణ, బుద్ద మోహన్, దొడ్డి చంద్ర, సూరిశెట్టి ప్రసాద్, బుద్ద బలరాం శ్రీనివాస్, నాగు, సంతోష్, మాధవ, వాసు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగం స్వచందంగా మానుకోవాలి



కంచరపాలెం : ప్లాస్టిక్ వినియోగం స్వచందంగా మానుకోవాల ని హెచ్ .పి.సి.ఎల్ విశాఖ రిఫైనరీ ఉద్యోగులు ఎస్సి, ఎస్టీ అశోసియేషన్, సభ్యులు కోరారు. ఈమేరకు జీవీఎంసీ 39 వ వార్డు పరిది ఏకలవ్య కాలనీ, గాంధీ నగర్,హెచ్ బి కాలనీ చాకలి గెడ్డ తదితర ప్రాంతల్లో ప్రజలకు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్ధాల గురించి వివరిస్తూ సోమవారం ఉదయం ర్యాలీ నిర్వహించారు . ఈమేరకు ప్లాస్టిక్ వినియోగం మానుకుంటామని అదేవిదంగా కాటన్ సంచులువాడుతామని కోలని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బాగంగా పలువురికి ఉచితగా కాటన్ సంచులను అందజేశారు. కార్యాక్రమంలో విశాఖ రిఫైనరీ ఉద్యోగులు వి.ఆశీర్వాదం, జి.నూక రాజు,డి.వి.రావు మరియు ఎన్. రామకృష్ణ స్వతహాగా పాల్గొన్నారు.

### సికింద్రాబాద్ తిరుమలగిరిలో దొంగల బీభత్సం

హైదరాబాద్: సికింద్రాబాద్ తిరుమలగిరిలో పట్టపగలే దోపిడీ దొంగల బీభత్సం సృష్టించారు. ఓ ఇంట్లోకి చొరబడిన ఐదుగురు దోపిడీ దొంగలు ఇంట్లో ఉన్న ఇద్దరు మహిళలను బంధించి ఆరు తులాల బంగారు ఆభరణాలు, నగదు అపహరించారు. సమాచారం తెలుసుకున్న నగర పోలీస్ కమిషనర్ అంజనీకుమార్ ఘటనా స్థలానికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. దోపిడీకి సంబంధించిన వివరాలను వారి నుంచి తెలుసుకున్నారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750





Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com